With compliments of Talichetty Jumpalli

# మాకొద్దు ఈ కల్లు సారా

# కీర్తనలు

Ac 3861

కృతిపతి

కీ॥ శే॥ నక్కా కుట్టయ్యగారు

గ్రంథకర్త

**నక్కా చినవెంకయ్య**

మద్యపాన నిషేధన ప్రచారకుడు

రెండవ కూర్పు 1000

**1935**

పబ్లిషర్

గొల్లనాగన్న మర్చెంటు నంద్యాల.

వెల 0—1—0

గ్రంథాలయము

పది. 522

# కృతిసమర్పణము

మాకొద్దు ఈకల్లు సార. అనుపుస్తకమును నాతల్లిదండ్రులకు కృతిగా సమర్పించుకొనుచున్నాను నాతండ్రి ముందు మద్యపానము సేవించుచు ధనమంతయు వ్రయముచేసి బీదజీవనము గడుపుచుండెను అట్టికాలములో (అనగా) 1922 సంవత్సరం మహాత్మగాంధిగారు ఏలూరు వచ్చినప్పుడు నాతండ్రి ఆమీటింగునకువెళ్లి మహాత్ములవారి బోధవిని 1922 సం॥ మొదలు 24 సం॥ వరకు మానివేసి 1924 సం॥ పరలోకగతులయిరి నాతల్లిదైవభక్తురాలు శాంతిశమదమాది సద్గుణములు గల తల్లి 1919 సం॥ పరలోకమునకేగిరి నాకు నాతల్లిదండ్రులయందు వుండు భక్తిచేత నాచేవ్రాయబడిన ఈపుస్తకమును నాతల్లిదండ్రులగు కీ॥ శే॥ నక్కా కోటియ్య ఈరమ్మగార్లకు ఈపుస్తకమును కృతిగాసమర్పించుకొనుచున్నాను.

ఇట్లు

తల్లిదండ్రుల పాదసేవకుడు

నక్కా చినవెంకయ్య

మద్యపాన నిషేధనప్రచారకుడు

వంగాయగూడెం

ఏలూరు

# మనవి

మహాజనులారా! మాకొద్దు ఈకల్లు సార అనుకీర్తనలు వ్రాయుటకు కారణము ఇప్పుడు దేశములో ఒకపూట వుండి ఒకపూట లేక అన్నమో రామచంద్రాయని అలవరించుచు ప్రస్తుత ఆర్థికదుస్థితివల్ల దేశము కృంగిపోవుచున్న సమయములో పీల్చిపిప్పి చేయుచున్న ఈకల్లు సారాయిని మనమందరము అరికట్టినట్లయితే మనభారతదేశము ముందు మంచి ఉచ్ఛస్థితికి రాగలదని నాదృఢవిశ్వాసము అందుకుగాను ఈమద్య పానమును మానిపించుటకు భగవంతుడు నాకిచ్చిన తెలివి తేటలతో కల్లు సార కంపునుగూర్చి కొన్ని కీర్తనలు వ్రాసినాను ఈకీర్తనలు పాడి అందు సారాంశమును గ్రహించి తప్పకుండ ఈల్లు సారాయిని మీమీసంఘముల నుండి బహిష్కరింతురని మనవి చేయుచున్నాను మహాకవీశ్వరులెల్లరు యేమైన తప్పొప్పులు ఉంటె మన్నించగలందులకు ప్రార్థించుచున్నాను.

హరిజనసంఘోద్ధారకులు దీనదయాపరులును పరోపకారులును ఖద్దరు దీక్షాపరులును ధనసంపన్నులును ధర్మధాతలును దైవభక్తులును అగు మహారాజశ్రీ **గొల్లనాగన్నగారు** మద్యపానమును మానిపించుట అత్యవసరమని మధ్యపానమువలన దేశము చాల బీదజీవనము చేయుచున్నది. కాబట్టి ఈ మధ్యపానమును మానిపించుటకు మద్యపాన నిషేధనప్రచారము అవసరమని శ్రీ నాగన్నగారు మాకొద్దు ఈకల్లు సార అనుకీర్తనలు 1000 ప్రతులు ధర్మముగా అచ్చువేయించినందులకు శ్రీ నాగన్నగారికి నాకృతజ్ఞతాభి వందనము లర్పించుచున్నాను.

ఇట్లు సజ్జన విధేయుడు

**నక్కా చినవెంకయ్య.**

హరిజనుడు.

మద్యపాన నిషేధనప్రచారకుడు వంగాయగూడెము

ఏలూరు (పశ్చిమ గోదావరి జిల్లా)

with compliments of Fati Chetty Jumpalau Rajahmundry

# మాకొద్దు ఈ కల్లుసార కీర్తనలు

1 కీర్తన——భజనచేసె విధము తెలియండి అనుమాదిరి

1 కల్లుమానె విధము తెలియండి. జనులార మీరు విధముగనుగొని లాభమొందండి ।క।
కల్లుమానె విధము తెలియక యిల్లు వళ్లు గుల్లజేసి ఎల్లకాలము కష్టపడి ధనమెల్లమీరు కల్లుకివ్వక ।క।

2 కల్లులో బహుకష్టముందండి చెప్పెదనువినుడి విధము తెలియక నష్టపడకండి కల్లుత్రాగి వళ్లు తెలియక ఎల్లరాపై దుముకుచుండ అల్లరీ సహించలేక ఎల్లరూనిను తన్నుచుందురు ।క।

3 దొంగతనమును నేరిపించూను మీకల్లుముంత వింతలూచేయుంచు మీచేత చెంతనున్నవారితోటి సికలుపట్టించీతుదకు వందనము పెట్టించుకోని వల్లకాటికి పంపునిమ్మళ్ల ।క।

4 వేశ్యలింటకు పంపుచుండూను మీకల్లుముంత ఎన్నిరో కష్టములు పెట్టూను అంత వింత లరుచుంటుచూపి వీదులందు త్రిప్పుచుండును. తుదకు వేశ్యలింట ప్రాణము వదలి రెందరో ఘనులు మీలో ।క।

5 వాసిగా ఏలూరు పురమందు వెలకొనియుండి దాసుడై మీకు మ్రొక్కుచుంటిని సూటిగా వంగాయగోడెము వాటమైన సేవకుండు సాటిచేయక మ్రొక్కుచుంటిని నీదితో వెంకయ్యమీకు ।క।

## 2 కీర్తన

1 ఏమనివర్ణింతూనె కల్లుముంత నిన్నేమనివర్ణింతూనే కల్లుముంత ।క।
రోజంత కష్టపడి కల్లుముంత కష్టపడ్డధనము తెచ్చి కల్లుముంత అంతాయు త్రాగితినె కల్లుముంత వట్టిచేతులతో ఇంటికొస్తి కల్లుముంత ।ఏమ।

2 నాపడతిఏమైనాదో కల్లుముంత నాబిడ్డలేమైనారో కల్లుముంత మత్తెక్కిబుర్రతిరిగి కల్లుముంత ఎత్తుబండపైనపండుకొంటికల్లుముంత ।ఏమ।

3 తెల్లవారగలేచి కల్లుముంత నాయిల్లువాకిలి చూచుకొంటి కల్లుముంత ఆకలని ఏడ్చువారు కల్లుముంత అన్నమని యేడ్చువారు ।ఏమ।

4 కండ్లారచూచినానె కల్లుముంతనారొమ్ముపైనకొట్టుకొంటి కల్లుముంతె నిను త్రాగనవద్దానికల్లుముంత నేననుకొంటి యొకదినము కల్లుముంత ।ఏమ।

5 నినువిడచినేనైతె కల్లుముంత ఒకనిమిషమైన వుండలేనె కల్లుముంత నీపొగరు నీను గురు కల్లుముంత నేనేమని వర్ణింతునే కల్లుముంత ।ఏమ।

6 నినుమరచి వుండలేనె కల్లుముంత నిన్ను ఎప్పుడు త్రాగుదునె కల్లుముంత, తెల్లాని నాతల్లి కల్లుముంత నీ కెల్లకాలము మ్రొక్కెదను కల్లుముంత ।ఏమ॥

## 3 కీర్తన

1 కల్లుత్రాగవలదూ బహుకష్టము లధికమురా నీయిష్టము వచ్చిన యట్టుల త్రాగిన కష్టములధికమురా ।క।

2 యిరుగు పొరుగువారునీ హీనుని చేతురురా యిరుగు పొరుగును ఎదిరికించితె యింతే నీ గతిరా ।క।

3 కల్లుత్రాగబోకు బహుకష్టము లొందకురా కల్లులో వుండేకంపు తెలుసుకొని కలవరింపకురా ।క।

4 తల్లిదండ్రిలానూ నీవు తన్నెద వెదుకురా తల్లిదండ్రులను తన్నిన పాపిని దండించునుయముడు ।క।

5 తాటికల్లుత్రాగి నీవు తంటాల్ పెట్టకురా తాటికల్లులోతంతు తెలుసుకొని త్రాగుడు మానుమురా ।క।

6 మానము పోవునురా కల్లుహీనునిచేయునురా మాన ప్రాణములు పోవకముందె మద్యము మానుమురా ।క।

## 4 కీర్తన (గ్రామఫోను)

1 ముంతామాయమ్మ నినుమరువజాలనే కల్లుముంతామాయమ్మ ।క।

2 అమ్మనీకు పేరు బలేకమ్మగున్నాదే యిమ్మహిలో నిన్ను బోలువారలెవ్వరే ।క।

3 చల్లపెరుగుపాలునీకు సాటిరావమ్మ నీసారామే మొగాని భల్ సంతోషమోయమ్మ ।క।

4 కల్లుకెళ్లెటప్పుడు మేముకలసి వెళ్లెదము మళ్లి తిరిగి వచ్చేటప్పుడు తన్నూలాడెదమె ।క।

5 ముంతకల్లు త్రాగినపుడు గంతులేతునె చెంతనున్నవారితోటి సికలు పటుదునే ।క।



6 దొంగతనము చేసినేను నిండుగాను త్రాగుచుంటె దండైన దొరలు వచ్చి దండనేసిరే ।క।

7 వళ్లు తెలియకుండ నేను పుల్లకల్లు త్రాగుచుంటె వళ్లంతపులసిపోయి ఒడలిపోతినె ।క।

8 అప్పుసప్పుచేసినేను ఎప్పుడునినుత్రాగుచుంటి అప్పులోరువచ్చువరకు ఐ. పి. పెడితినే ।క।

## 5 కీర్తన (లేవరాయిదేటి నిద్దరా ఓభరత సోదర అనుమాదిరి)

1 మానరా యీమద్యపానము ఓభరతసోదరా మానరా యీమద్యపానము ।మాన।

కాకిమూకలు త్రాగుచుండియు ఈగలెన్నో చచ్చుచుండును రొచ్చు కల్లుత్రాగినీవు పిచ్చివాడవై పోవుదువురా ।మాన।

2 త్రాగను యీకల్లుసారాయి ఓభరతసోదర త్రాగకు, కల్లుసార త్రాగి నీవు యిల్లువాకిలమ్మివేసి పిల్లజెల్లనేడిపించి ఎల్లకాలం కష్టపడకు ।మాన।

3 కాలమెల్లామారి పోయింది ఓభరత సోదరా కాలమెల్ల. కాలమెల్ల మారిపోయి కష్టములు ప్రాప్తించె మనకు కూడుగుడ్డలేక దేశము కూలిపోవుచుండెనురా ।మా।

4 నీతి బోధలినక చెడకుర ఓభరతసోదర నీతిబోధ. దేశభక్తులెందరెందరో నీతినీకుచెప్పుచుండ బూతులెన్నో తిట్టిభక్తు నీతిలేక తిరగకుర ।మాన।

## 6 కీర్తన (చల్ మొహానరంగ అనుమాదిరి)

1 పావలాకుడ్రాముసార డ్రాముకొక్క కోడిగుడ్డు గ్రుడ్డుతీని గురకపెట్టకురన్న ।పావ।

2 సారలోను సారముందని సాలివచ్చేవరకు త్రాగిసాలిపుట్టి సచ్చిపోమెదవన్న ।పావ।

3 డ్రాముపైన డ్రాముత్రాగి డ్రాముకొక్కసీకుతీసి సీకుతీని చింతనొందకురన్న ।పావ।

4 వందలాది ధనముతెచ్చి విందులాగదినముత్రాగి తందనాలు వేయబోకుమురన్న ।పావ।

5 ధనమెల్లదారబోసి మానమెల్ల గోలిపోయి జ్ఞానమెల్లాజ్ఞానమాయెనురన్న ।పావ।

6 బుద్ధిసార త్రాగినీవు బుద్ధిలేక అదురుచుంటె ముద్దపూసలిరగతందురు రన్న ।పావ।

7 చేతినొక్క కాసులేక వీధులంట తిరుగుచుంటె సుట్టుసుట్టి నెట్టుచుందురురన్న ।పావ।

8 తల్లిపిల్లకు కల్లునేర్పి యిల్లువాకిలమ్మివేసి వలకాటిలో యిల్లుకట్టకు ।పావ।

9 నక్కవెంకయ్య మీకు నిక్కమైన బందులాగ నొక్కిచెప్పుతాడు వినుమురరన్న ।పావ।

## 7 కీర్తన (మాకొద్దు నల్లదొరతనము అనుమాదిరి)

1 మాకొద్దుయీకల్లుముంత బాబు మాకొద్దుయీకల్లుముంత ।మాకొ మాపాలిరాకాసి మమ్ముతినుటకుపుట్టె మాకొద్దు యీకల్లుముంత ।మాకొ।

2 పగలంత కష్టపడి పావలాకూలి తెచ్చి కల్లుకొట్టుకునే నెళ్లుచుండ తిండి లేక పిల్లాలేడ్చుచుండ సోమపుట్టిభార్యయేడ్చుచుండ ఎల్లరొచ్చినన్ను తిట్టుచుండ తిట్టువారిపైనే దుముకుచుండ పళ్లువిరగదన్ని పడజేసి వెళ్లారు ।మా।

3 నీతిజాతి లేక కోతిలాగ నేను కొంపాకొంపకుతిరుగుచుండ చేతగవ్వ లేక వెతలుజెంద తోడివారు నాకై జూచుచుండ దొంగతనమునకై నే జూచుచుండ తెల్లదొరలు నాకై వెతకుచుండ దేవపారిపోయి నేను నేను పలుగాకి నైతీని ।మా।

4 అణాకుఒకముంత అందూకు త్రాగితిఅంతు తెలియలేదు బాబు ముంత త్రాగితె మురుగొచ్చు బాబు సారత్రాగితె సంతోషమండి గంతులేయించు నాచేతనండి చెంతనున్నోరితో సికలూపట్టించుచు పంతమేసి నన్ను పడగొట్టుచుండూను ।మా।

5 కల్లుత్రాగి నేనుకష్టపడితీనండి కడవాకునేమొక్కుచుంటి తాటికల్లుకు దాసూడనైతి యీతకల్లూకుయింపూడనైతి సారాబ్రాంధికిసాక్షి నేనైతి పరమభక్తూలకు పాపినైతి కల్లుత్రాగుటవల్ల కలిగింది యీ ముప్పు ।।మా।।

6 దాసానదాసులకు దాసుడనేనయ్య దోసిలొగ్గితిరుగుచుంటి కాసుయివ్వాడు కన్నాతండ్రైన బువ్వపెట్టారు పుణ్యాత్ములైన చేరనివ్వారు



స్నేయితులైన కంటసూచనైన కనికారించారు యితకరువునాకు యీకల్లు తెచ్చిందిమా।।

## 8 కీర్తన

1 తండ్రులారా తల్లులారా అన్నలారా. కల్లుమానితె కష్టముపోవునమ్మలారా ।।తండ్రి।।

2 చీమదోమలు పాము పురుగు లయ్యలారా నచ్చియుండును కల్లులోపల అమ్మలారా ।।తండ్రి।।

3 రొచ్చుకల్లు త్రాగి మీరు అన్నలారా. పిచ్చివారైరై పీన్గులాదురు తండ్రులారా ।।తండ్రి।।

4 ఏన్గువంటివారినిమిమ్ము అన్నలారా. పీన్గులాగా చేయునుకల్లు తండ్రులారా ।।తండ్రి।।

5 మంగకాయల పులుసుపోసితె తల్లులారా. పొంగుచుండును కల్లుకుండ తండ్రులారా ।।తండ్రి।।

6 రోషమంతులనుచు మీరు అన్నలారా. మీసములను దువ్వచుంటె తమ్ములారా ।।తండ్రి।।

7 చిప్పచేతికిచ్చి ముంత అన్నలారా చెప్పకుండ పోవునయ్య తండ్రులారా ।।తండ్రి।।

8 మానుడి మానుండి మీరు కల్లుసార. మానకుంటె పరువూలేదు అమ్మలారా ।।తండ్రి।।

## 9 కీర్తన (యీశ్వర జగదేశ్వర అనుమాదిరి)

1 కల్లుసార త్రాగి నేను కాలమంతా గడిపితిని యీశ్వర. కల్లు త్రాగను కష్టపడను కన్నులెత్తిచూడుమయ్య యీశ్వరా ।।క।।

2 కల్లుత్రాగి ఎల్లవారిని చెల్లనాడితి యీశ్వర మల్లచిప్ప చేతికిచ్చి వెళ్ళిపోయిందీశ్వర ।।క।।

3 తల్లితండ్రుల తన్నుచుంటిని దయయు లేకను యీశ్వర. దండనాది ఎముడు నన్నుదండ నేయును యీశ్వర ।।క।।

4 పరమ పాపిని లోభినైతిని దారిజూపుముయీశ్వర. కల్లుసార త్రాగనయ్య కనికరించుము యీశ్వర ।।క।।

5 జ్ఞానులకు సుజ్ఞానులకు నజ్ఞానినైతిని యీశ్వర. పరమ పావన రామచంద్ర కల్లుత్రాగను యీశ్వర ।।క।।

6 అన్నదమ్ములు అక్క-చెల్లెలు అడలుచుండిరి యీశ్వర. పరమ
పాపిని లోభినయ్యి త్రాగుచుంటిని యీశ్వర ॥క॥

7 మానుచుంటిని కల్లుసారమానుచుంటిని యీశ్వర. మానకుంటె క
లుసార మన్ను చేయును యీశ్వర ॥క॥

8 వాసిగా ఏలూరు పురమునివాసుడైన యీశ్వర. ఖ్యాతిగల
వెంకయ్య దాసును. నీతి తెల్పితి యీశ్వర ॥క॥

10 కీర్తన గాంధి దేవ మహాగాంధిదేవ అనుమాదిరి

1 కల్లూ తల్లీ మహాసార తండ్రి. మీయిద్దారాను దాసుడనై చెడితి
నిలలోన ॥క॥

2 తెల్లనిదానమా కల్లూముంతమ్మచల్లగాను నీకు మొక్కుదు వెళ్లి
పోవమ్మ ॥క॥

3 నల్లానిసారా నిన్నునమ్మ లేనన్న. నమ్మినందుకు నలగకొట్టి. పారి
పోతివి ॥క॥

4 కూటికి గుడ్డాకూ నాకు లోటుచేసితిరే లోటుచేసి చెప్పాకుం
డా చేటు తెచ్చితిరి ॥క॥

5 మిమ్ము నమ్మినే మీసములు దువ్వుచుంటే. గోచిగుడ్డా పెట్టినన్ను
గొప్పచేసితిరి ॥క॥

6 గంజిలేకనే కష్టములూపడుచుంటే. అప్పులోరు వచ్చినన్ను అరష్టు
చేసిరే ॥క॥

7 భార్యపిల్లలనూ. నేబాధలుపెట్టూచు. తిండిలేకయెండాపెట్టి నిండుగ
తాగితిని ॥క॥

8 కల్లుముంతమ్మా. నీస్నేహమువద్దమ్మా నీస్నేహము పట్టినందుకు
నేను చెడితినోయమ్మ ॥క॥

9 సారాకాయన్న. నీకంపేవద్దన్నా. నీకంపూవల్ల కరిగిపోయి కష్టాపడు
చుంటి ॥క॥

10 రామచంద్రి శ్రీరామచంద్రి. నీవుసాక్షిగ కల్లుసారా విడుచు
చుంటిని. ॥క॥

11 యేలూరునందూ వంగాయగూడెములో నక్కా వెంకయ్య బోధవల్ల
విడుచుచుంటిని ॥క॥

23624 ~~23584~~ Nb